

ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసిన మేడిపల్లి గ్రామస్తులు

సమస్యల పరిష్కారానికి కృషి

యాచారం : మండలంలోని మేడిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు మంగళవారం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిశారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమెజాన్ కంపెనీ సహకారంతో నిర్మిస్తున్న వంటశాలను పాఠశాల ప్రాంగణంలో కాకుండా వేరేచోట నిర్మించేలా చూడాలని కోరారు. పాఠశాల గ్రౌండ్ మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉన్నాయని, విద్యుత్ అధికారులతో మాట్లాడి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అండర్ డ్రైనేజీ సమస్యను సైతం పరిష్కరించాలని కోరారు. వీటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీశైలం. ఆలంపల్లి నర్సింహ, బాల్‌రాజ్, జంగయ్య, గౌస్, మల్లేశ్, కుమార్, వెంకట్‌రెడ్డి, లాజర్, గణేశ్ ఉన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ఎంపీటీసీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల, జూలై 3 : మండలంలోని ప్రజాప్రతినిధులను కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఘనంగా సత్కరించారు. మంగళవారం మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని ఎంపీటీసీల పదవీ కాలం ముగిసిన సందర్భంగా ఎంపీపీ పద్మారెడ్డి, వైస్ ఎంపీపీ శంకర్‌నాయక్, కిషన్‌రెడ్డి, ఏమిరెడ్డి జైపాల్ రెడ్డి, కొత్త పాండుగౌడ్ ఎంపీటీసీలను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ కరెంట్, మంచీనీరు సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. కార్యక్రమంలోని జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, సింగల్ విండో చైర్మన్ తిరుమల్ రెడ్డి, తహసీల్దార్ సునీల్‌కుమార్, ఎంపీడీవో పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల్లో ఆలోచనా శక్తి పెంపొందిస్తాం

ప్రీ స్కూల్ విద్యపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమాధికారి పద్మజా

మంచాల, జూలై 2: అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు మూస విధానంతో కొనసాగే బోధనకు స్వస్తిపలుకుతూ చిన్నారుల్లో ఆలోచనా శక్తి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని జిల్లా సంక్షేమాధికారి పద్మజా అన్నారు. మంగళవారం మంచాల రైతు వేదికలో ప్రీ స్కూల్ విద్యపై అంగన్‌వాడీ టీచర్లకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల ఎత్తు, బరువులను చూసి వారికి సరైన ఆహారం అందించాలని కోరారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు తగిన పోషకాహారం అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కల్పన పల్లవి, సత్తమ్మ, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల ప్రారంభం

ఇనాంగూడలో నిర్మించిన అంతర్గత, సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీపీ రేఖామహేందర్‌గౌడ్, అధికారులు

అబ్దుల్లాపూర్‌మెట్, జూలై 2 : అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలోని అబ్దుల్లాపూర్, బాటసింగారం, ఇనాంగూడ, కవాడిపల్లి, తారామతిపేట, గౌరెల్లి, కుత్బుల్లాపూర్ గ్రామాల్లో రూ. కోటి 22లక్షల ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్లను ఎంపీపీ రేఖామహేందర్‌గౌడ్, జడ్పీటీసీ బింగి దాస్‌గౌడ్, అధికారులతో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఐదేండ్ల కాలంలో గ్రామాలను అన్ని రంగాల్లో దశల వారీగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొలన్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీలు తాటిపల్లి సౌమ్యరమేశ్ గౌడ్, వెంకటేశ్, భీమగోని భాస్కర్‌గౌడ్, చేగూరి వెంకటేశ్, బాలలింగస్వామి, మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్‌పాషా, ఎంపీడీవో శ్రీవాణి, ఎంపీవో వినోద, డీఈఈ సయ్యద్ అహ్మద్ అబ్బాస్, ఏఈలు సూర్యతేజ, విద్యారాణి, స్వేత, మాజీ సర్పంచ్ యశోదఉషయ్యగౌడ్, పంచాయతీ కార్యదర్శులు తుల్జాప్రసాద్, అరుణ, రజనీకాంత్‌రెడ్డి, రమేశ్ తదితరులు ఉన్నారు.

నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

తహసీల్దార్లకు వినతిపత్రాలు అందజేసిన ఉద్యోగార్థులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపట్టిన బీజేవైఎం, బీజేపీ నేతలు



డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

ఇబ్రహీంపట్నం, జూలై 2 : నిరుద్యోగుల సమస్యలు వెంటనే ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్లు వేస్తామని చెప్పి నేటికి నిరుద్యోగులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించటం సరైంది కాదన్నారు. నోటిఫికేషన్లు విడుదల చేసి నిరుద్యోగులను ఆదుకోవాలని కోరారు. గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 1:100ప్రకారం క్వాలిఫై చేయాలని, గ్రూప్ 2, గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులు పెంచాలన్నారు. ప్రస్తుత డీఎస్సీ పరీక్ష తేదీలను వాయిదా వేసి నూతన తేదీలను ప్రకటించి, అన్ని నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33శాతం రిజర్వేషన్ కేటాయించాలన్నారు. కానిస్టేబుల్ నియామకాల్లో అభ్యర్థులకు అన్యాయం చేస్తున్న జీవో 46ను వెంటనే రద్దుచేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు గోదాల శేఖర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రవీందర్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు సూరంపల్లి రూపక్, జిల్లా కార్యదర్శి మైలారం విజయ్‌కుమార్, ఆదిబట్ల మున్సిపల్ అధ్యక్షుడు వినయ్ తదితరులున్నారు.

జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేయాలి

షాబాద్ : ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను వెంటనే విడుదల చేయాలని బీజేవైఏం జిల్లా అధికార ప్రతినిధి మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ అల్లాడ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ మధుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గ్రూప్-1 ప్రిలిమ్స్‌లో 1-100 ప్రకారం క్వాలిఫై చేయాలన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కిరణ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు మహేశ్, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మాణెయ్య, నాయకులు రవీందర్‌రెడ్డి, హరీశ్, రవిగౌడ్, అనంతం, దయాకర్, రాఘవేందర్, విక్రమ్, భాస్కర్‌రెడ్డి ఉన్నారు.

షాబాద్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

కడ్తాల్ : నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ్‌జీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో తహసీల్దార్ ముంతాజ్‌ని స్థానిక బీజేపీ నాయకులతో కలిసి ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భగీరథ్‌జీ మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో నిరుద్యోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అన్ని ఉద్యోగాల నియామకాల్లో మహిళా అభ్యర్థులకు 33 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. వీరి వెంట బీజేపీ మండలాధ్యక్షుడు మాన్యానాయక్, బీజేవైఎం ఉపాధ్యక్షుడు మధుసూదన్, నాయకులు కృష్ణ, మణి, అజిత్, వినోద్, సందీప్, తరుణ్, సతీశ్, శ్రీకాంత్, మల్లేశ్ పాల్గొన్నారు.

నిరుద్యోగుల డిమాండ్లను పరిష్కరించాలి

మొయినాబాద్ : నిరుద్యోగల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగశారం మొయినాబాద్ మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనకు మద్దతుగా బీజేవైఎం మండల కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారులకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ప్రధానకార్యదర్శి గణేశ్, ట్రైనింగ్ సెల్ రాష్ట్ర ఇన్‌చార్జి సుదీంద్ర, బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, బీజేపీ నాయకులు ప్రకాశ్, ప్రభాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాధవరెడ్డి, మహేందర్, వెంకటేశ్, మధుసూదన్‌గౌడ్, పవనయాదవ్, మల్లేశ్ పాల్గొన్నారు.

కడ్తాల్: తహసీల్దార్ ముంతాజ్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి భగీరథ్‌జీ

యాచారం : నిరుద్యోగ సమస్యను వెంటనే పరిష్కరించాలని బీజేవైఎం స్టేట్ లీగల్‌సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం, బీజేపీ మండల అధ్యక్షుడు తాండ్ర రవి అన్నారు. నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తహసీల్దార్ అయ్యప్పకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, శ్రీకాంత్ రెడ్డి, శ్రీధర్‌గౌడ్, కృష్ణ, బీరప్ప, ఐలేశ్, శ్రీనాథ్, శివమోడి, శ్రీకాంత్, శివ ఉన్నారు.

25వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలి

కొత్తూరు : 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ వేయాలని బీజేపీ మండలాధ్యక్షుడు మంగలి రమేశ్, మున్సిపాలిటీ అధ్యక్షుడు నాగరాజు చారి అన్నారు. నిరుద్యోగల సమస్యలపై బీజేవైఎం రాష్ట్ర వ్యాప్త నిరసనలో భాగంగా కొత్తూరు బీజేవైఎం మండలాధ్యక్షుడు అంబటి శ్రీశైలం ఆధ్వర్యంలో తహసీల్దార్ రవీందర్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీశైలం, నాయకులు రణధీర్‌గౌడ్, జనరల్ సెక్రెటరీ ప్రశాంత్, శివ, గణేశ్, బీజేపీ నాయకులు మాణిక్యం, గణేశ్, శ్రీశైలం, మల్లేశ్ పాల్గొన్నారు.

షాద్‌నగర్‌టౌన్ : నిరుద్యోగుల ఉద్యోగ కలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్‌రెడ్డి, అందే బాబయ్య, బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్ అన్నారు. బీజేవైఎం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో మంగళవారం బీజేపీ, బీజేవైఎం నాయకులు నిరసన తెలిపి అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కో కన్వీనర్ సుబ్రహ్మణ్యం, సాయి, వివేక్, బుషికేశ్, సందీప్, విజయ్, రవీందర్, శ్యాంసుందర్, సురేశ్, వెంకటేశ్, మురళీ పాల్గొన్నారు.

చేవెళ్ల టౌన్ : డీఎస్సీ పరీక్షల తేదీలను వాయిదా వేసి మెగా డీఎస్సీని ప్రటించాలని మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట బీజేవైఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, తహసీల్దార్ కిష్టయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం ఆయకులు పాల్గొన్నారు.

నేడు మంచాలలో ఎమ్మెల్యే పర్యటన

మంచాల, జూలై 2: మంచాల మండలం వివిధ గ్రామాల్లో అభివృద్ధి, శంకుస్థాపన కార్యక్రమాలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి బుధవారం ఉదయం పర్యటిస్తున్నట్లు మంచాల ఎంపీడీవో బాల శంకర్ మంగళవారం ఒక్క ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆగపల్లి, జాపాల, అస్మత్‌పూర్, కాగజ్‌ఘట్, మంచాల గ్రామాల్లో రూ. 85లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులు, శంకుస్థాపన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవుతున్నందున వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సకాలంలో హాజరుకావాలని కోరారు.

6న తైబజార్ వేలంపాట

కొత్తూరు, జూలై 2: కొత్తూరు మున్సిపాలిటీ తైబజార్ వేలంపాట జూలై 6, శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ బాలాజీ మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తైబజార్ వేలంపాటలో పాల్గొనేవారు ఈ నెల 4 నుంచి 5వ తేదీ సాయంత్రం వరకు రూ. 10వేల డీడీతో పాటు రూ. 2 వేలు చెల్లించి దరఖాస్తు ఫారం కొనుగోలు చేయాలని వివరించారు. కమిషనర్ కొత్తూరు పేరిట డీడీ సమర్పించాలని పేర్కొన్నారు.

నేడు సర్వసభ్య సమావేశం

షాబాద్, జూలై 2: నేడు షాబాద్ మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో అపర్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 11గంటలకు మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎంపీపీ కోట్ల ప్రశాంతిరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాల ఎంపీటీసీలు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, ఆయా శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆమె కోరారు.

కొత్తూరులో..

కొత్తూరు : కొత్తూరు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అధ్యక్షతన బుధవారం నిర్వహిస్తున్నామని ఎంపీడీవో అరుంధతి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని వారు వివరించారు. నేటితో ఎంపీటీసీ పదవీకాలం ముగియనుంటడంతో వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, ఆయా శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె సూచించారు.

ముడిమ్యాల్‌లో ఉచిత వైద్య శిబిరం

చేవెళ్ల రూరల్, జూలై 2 : చేవెళ్ల మండల పరిధిలోని ముడిమ్యాల్‌లో నేడు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చేవెళ్లలోని డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి దవాఖాన సౌజన్యంతో వైద్యం శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు, ఇందులో బీపీ, షుగర్, తదితర వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేస్తారని తెలిపారు.

వ్యర్థాల తరలింపునకు వేలం

ఆమనగల్లు, జూలై 2: ఆమనగల్లు పురపాలక పరిధిలోని చికెన్, మటన్ దుకాణాల నుంచి వ్యర్థాలను తరలింపునకు మంగళవారం పురపాలక సంఘం కార్యాలయంలో వేలం నిర్వహించడం జరిగింది. ఈ వేలంలో ముగ్గురు పాల్గొనగా కర్కల్‌పహడ్ గ్రామానికి చెందిన ఆంజనేయులు రూ. 3.05 లక్షలకు దక్కించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాంపాల్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కమిషనర్ వసంత, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేత

షాబాద్, జూలై 2: మండల పరిధిలోని తిమ్మారెడ్డిగూడ ప్రాథమికోన్నత పాఠశాలలో దాతలు బొంతపల్లి విద్యాసాగర్, బొంతపల్లి వీరేశ్, బొంతపల్లి వీరయ్యలతో కలిసి మంగళవారం తిమ్మారెడ్డిగూడ గ్రామ మాజీ సర్పంచ్ మద్దూరి శకుంతల విద్యార్థులకు నోట్ బుక్కులు, పెన్నులు, పలకలు ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సునీత, మాజీ ఎంపీటీసీ మద్దూరి పాండు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆలయానికి విరాళం

చేవెళ్ల రూరల్, జూలై 2 : చేవెళ్ల మండల పరిధి తండగిపల్లిలో నిర్మిస్తున్న హనుమాన్ ఆలయ నిర్మాణానికి మంగళవారం హైదరాబాద్‌కు చెందిన రామకృష్ణ తమవంతు సాయంగా రూ. లక్ష నగదును విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులకు దాత రామకృష్ణను ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో తంగడిపల్లి మాజీ సర్పంచ్ లింగంపల్లి అనూష సత్తయ్య గౌడ్, గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

షాబాద్, జూలై 2: గ్రామీణ ప్రాంతాల్లోని పేద ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మద్దూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం షాబాద్ మండల పరిధిలోని మద్దూరు గ్రామంలో వెల్‌స్పన్ ఫౌండేషన్, భాస్కర దవాఖాన, శ్రీ బాలాజీ దంత వైద్యశాల వారి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో 200 మందికి వైద్యపరీక్షలు చేశారు. కార్యక్రమంలో వెల్‌స్పన్ ఫౌండేషన్ సీఎస్ఆర్ హెడ్ సురేఖ, వైద్యులు సాయికృష్ణ, సాహితీ, ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ భద్రయ్య, శిరీష, రమేశ్, భాస్కర్, సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే అభివృద్ధి

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, జూలై 2 : గడిచిన ఐదేండ్లలో శంకర్‌పల్లి మండలాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులందరి సహకారంతో అభివృద్ధి చేశామని ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం శంకర్‌పల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. చేసిన అభివృద్ధి పనులు, నిధుల వినియోగం తదితర అంశాలను ఎంపీటీసీలు సభలో వివరించారు. తమకు ఎంపీపీ అందుబాటులో ఉండి అభివృద్ధి సహకరించారని, ఆయన సేవలు గొప్పవని కొనియాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఐదేండ్లలో మండల పరిషత్ నిధులు రూ.5.5 కోట్లు, రూర్బన్ నిధులు రూ.25 కోట్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.7 కోట్లు మొత్తం రూ.37 కోట్ల 50 లక్షలతో మండలాన్ని అభివృద్ధి చేశామని, అభివృద్ధి విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిధుల సహకారం మరువలేనిదని అన్నారు.

ప్రజా ప్రతినిధులను గౌరవించాలి

ప్రజాప్రతినిధులను అధికారులు గౌరవించాలని ఎంపీపీ ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి అన్నారు. అందరు అధికారులు సహకరించారని, ఒకరిద్దరు అధికారులు అస్సలు సహకరించలేదని, ప్రజాస్వామ్యంలో ఇది మంచి పద్ధతి కాదన్నారు. అధికారుల తీరు మార్చుకొని పనుల్లో శ్రద్ధ వహించి నిబద్ధతతో విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ ఎంపీటీసీలు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డిని సత్కరించారు. సమావేశంలో వైస్ ఎంపీపీ ప్రవళిక, ఎంపీడీవో వెంకయ్య, మిషన్ భగీరథ అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ సెక్రటరీలు, మండల పరిషత్ కార్యాల సిబ్బంది పాల్గొన్నారు.

మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాం

సాలార్‌పూర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ దశరథ్‌నాయక్, ఎంపీటీసీ

కడ్తాల్, జూలై 2: అభివృద్ధిలో కడ్తాల్ మండలాన్ని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దామని, జడ్పీ నిధులతో గ్రామాలు, తండాల్లో మౌలిక వసతులు కల్పించినట్లు జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సాలార్‌పూర్ గ్రామంలో జడ్పీ నిధులు రూ.5 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులు, ఎంపీటీసీ ప్రియారమేశ్‌నాయక్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో గ్రామాలు అన్ని విధాలా అభివృద్ధి సాధించాయని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ నేత కేసీఆర్ మంజూరు చేసిన నిధులతో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, తాగునీటి సదుపాయం కల్పించినట్లు తెలిపారు. గ్రామాల్లో మిగిలిపోయిన అభివృద్ధి పనులకు కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను కేటాయించాలని సూచించారు. అనంతరం బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రమేశ్‌నాయక్ జన్మదిన వేడుకల్లో జడ్పీటీసీ పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సువాలీపంతూనాయక్, మాజీ సర్పంచ్ హరిచంద్ నాయక్, నాయకులు రమేశ్‌నాయక్, బాబా, తావుర్యా, కుమార్, రాజు, ఈశ్వరప్ప అంజయ్య, జైపాల్, అనిల్, శ్రీరాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఏర్పాట్లు పూర్తిచేయాలి

ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతున్న ఎంపీపీ కృపేశ్

ఇబ్రహీంపట్నంరూరల్, జులై 2 : హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని ఇబ్రహీంపట్నం మండల పరిషత్ అధ్యక్షుడు కృపేశ్ అన్నారు. మండల పరిధిలోని రాయపోల్ గ్రామంలో ఉపాధిహామీ పథకం కింద కూలీలు తీస్తున్న గోతులను ఆయన మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొక్కలు నాటే కార్యక్రమం నాటికి గ్రామాల్లో గోతులు సిద్ధం చేసి ఉంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటమ్మ, ఏపీవో తిరుపతాచారి, ఎంపీటీసీ మంగతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

మండల అభివృద్ధికి కృషి

యాచారం, జూలై2: ఐదేండ్లు ప్రజాప్రతినిధిగా మండల ప్రజలకు సేవచేసే అవకాశం రావడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు ఎంపీపీ కొప్పు సుకన్యభాష అన్నారు. మండల ప్రాదేశిక సభ్యుల పదవీకాలం నేటితో ముగియనుండటంతో మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. ఎంపీపీ సుకన్యతో పాటుగా మండల ఎంపీటీసీలను అధికారులు, ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ..ఐదేండ్లు ఎంపీపీగా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అధిక నిధులు తీసుకొచ్చి మండల అభివృద్ధికి కృషి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ అయ్యప్ప, ఎంపీడీవో నరేందర్‌రెడ్డి, వైస్ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, పలు పార్టీల నాయకులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

విగ్రహాలను ధ్వంసం చేయడం సరికాదు

ఇబ్రహీంపట్నంరూరల్, జూలై 2 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పేదప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను ఆంధ్రప్రదేశ్‌లో ధ్వంసం చేయడం సరికాదని కాంగ్రెస్ నాయకుడు మాదగోని జంగయ్యగౌడ్ అన్నారు. మంగళవారం ఇబ్రహీంపట్నం చెరువుకట్టపై వైఎస్సార్ విగ్రహానికి పూలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాలశివుడు, శ్రీనివాస్‌నాయక్, యాదగిరి, ప్రసాద్‌గౌడ్ తదితరులున్నారు.

రైతుల అభిప్రాయం మేరకే రైతు భరోసా

సమావేశంలో మాట్లాడుతున్న ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

చేవెళ్ల రూరల్, జూలై 2 : రైతుల అభిప్రాయం మేరకు రైతు భరోసా ఇవ్వడానికి ప్రభుత్వం సానుకూలంగా ఉన్నదని ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం ముడిమ్యాల్ గ్రామంలోని సహకార సంఘం కార్యాలయం ఆవరణలో చైర్మన్ అధ్యక్షతన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమా